కర్నూలు | నంద్యాల

వార్త

3 జూన్ 2025 మంగళవారం పేజీలు 4


# లంచం తీసుకున్న.. సీఐ కానిస్టేబుల్ సస్పెన్షన్



**: ఆదేశాలిచ్చిన డీఐజీ డా.కోయ ప్రవీణ్**

**కర్నూలు, జూన్ 02, ప్రభాతవార్త :**

కర్నూలు నాల్గవ పట్టణ సిఐ మధుసూధన్ గౌడ్ ను, కర్నూలు నాల్గవ పట్టణ హెడ్ కానిస్టేబుల్ రవి లను సోమవారం సస్పెండ్ చేస్తూ కర్నూల్ రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఒక కేసు విషయంలో భాధితుని నుంచి రూ. 80 వేలు లంచం తీసుకుంటూ సిఐ, హెడ్ కానిస్టేబుల్ ఏసీబీ పోలీసులకు పట్టుబడి , అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు రావడంతో కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సిఫారసుల మేరకు కర్నూల్ రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ కర్నూలు నాల్గవ పట్టణ సిఐ మధుసూధన్ గౌడ్ ను, కర్నూలు నాల్గవ పట్టణ హెడ్ కానిస్టేబుల్ రవిలను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.



# ఆదమరిచారా అంతే సంగతులు!

**: నన్ను పట్టించుకోరా అంటున్న 19వ బ్లాకు కరకట్టకాలువ**

**రుద్రవరం, జూన్ 2, ప్రభాతవార్త**

మండలపరిధిలోని అప్పనపల్లె, గోనంపల్లె గ్రామాల సమీపంలో ఉన్న 19వ బ్లాకు ఉపకాలువ కరకట్టపై వెళ్లే రైతులు, వాహనదారులు ఆదమరిచారా అంతే సంగతులు. నన్ను పట్టించుకోరా అంటున్న 19వ బ్లాకు ఉపకాలువ కరకట్ట. తెలుగుగంగ అధికారులు సాగునీరు విడుదల చేసినప్పుడు ఆ నీటి అలల తాకిడి ఉధృతికి కోతకు గురైన ఆకాలువ కట్టపై నిత్యం రైతులు, వాహనదారులు వెళ్తూ ఉంటారు. కాల్వకట్టపై వెళ్లాలంటే వాహనదారులు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడతున్నారు. ఇందుకు సంబంధించి అధికారులు కోతకు గురైన ఈ కట్టను చదునుచేసి మట్టిని బలోపేతం చేయవలసిందిగా ఆయా గ్రామా ప్రజలు రైతులు, వాహనదారులు కోరుతున్నారు.



# అర్జీ దారులు సంతృప్తి పొందేలా పరిష్కరించాలి..: జిల్లా కలెక్టర్

**కర్నూలు, జూన్ 02, ప్రభాతవార్త :**

అర్జీ దారులు సంతృప్తి పొందేలా సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు.. పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులను గడువు లోపు పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు..అర్జీదారుని తో మాట్లాడి అర్జీ కి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికపుడు చూడాలని చెప్పినప్పటికీ కూడా అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని, చూడకపోతే చర్యలు తప్పవని కలెక్టర్ తెలిపారు.. గూడూరు తహసిల్దార్ లాగిన్ లో 5, 6 రోజుల నుండి ఒక అర్జీ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ లాగిన్ లో 6 రోజుల నుండి ఒక



అర్జీ చూడకుండా ఉన్నాయన్నారు.. లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు పెండింగ్ లో లేకుండా చూడాలని కలెక్టర్ తెలిపారు... మండల స్పెషల్ ఆఫీసర్లు గ్రామాలలో పర్యటించండి మండల స్పెషల్ అధికారులు 2 నెలల్లో మండలం లోని అన్ని గ్రామాలను పర్యటించాలని కలెక్టర్ ఆదేశించారు.. పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, ఎఫ్ పి షాపులు, వసతి గృహాలు, ఓ హెచ్ ఆర్ ఎస్ ట్యాంక్ లు శుభ్రత, పారిశుద్ధ్య, డ్రైనేజ్ క్లీనింగ్, తదితరాలను పరిశీలించి నిర్దేశించిన ప్రొఫార్మాల్లో తనిఖీ నివేదికలు ఇవ్వాలని కలెక్టర్ మండల స్పెషల్ అధికారులను ఆదేశించారు... వర్షాకాలం మొదలవుతున్నందున పారిశుధ్యం, నీటి ట్యాంక్ ల క్లీనింగ్, క్లోరినేషన్ ప్రక్రియలు ప్రతి గ్రామంలో జరిగే విధంగా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.. గ్రామాల్లో సమస్యలు ఏమున్నా తమ దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య మాట్లాడుతూ యోగాంధ్ర క్యాంపెయిన్ లో భాగంగా మాస్టర్ ట్రైనర్ లు మండలాలలో ట్రైనింగ్ ఇచ్చిన వారిని వారి లాగిన్ లో మ్యాపింగ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. కార్యక్రమంలో డిఆర్ఓ సి.వెంకటనారాయణమ్మ, హౌసింగ్ పిడి చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు..

# చట్టపరంగా న్యాయం చేస్తాం..!

**: కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**

**: ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 83 ఫిర్యాదులు.**

**కర్నూలు, జూన్ 02, ప్రభాతవార్త :**

కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 83 ఫిర్యాదులు వచ్చాయి. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, సీఐ లు పాల్గొన్నారు.



# పాణ్యం సిమెంట్ ప్యాక్టరీ కార్యకలాపాలు ప్రారంభించండి

- జాప్యంచేస్తే వేరొకరికి అప్పగిస్తాం
- కార్మికుల విషయంలో మాటలు లేవు
- ఎండినే దిగిరావాలి
- డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి

**బేతంచెర్ల, జూన్ 2, ప్రభాతవార్తః**

పాణ్యం సిమెంట్ ప్యాక్టరీ కార్యకలాపాలను వెంటనే ప్రారంభించి కార్మికులకు ఉపాధి కల్పించాలని జాప్యం చేస్తే వేరొకరికి అప్పగించి ప్యాక్టరీని ప్రారంభించేలాగ చర్యలు చేపడతామని కార్మికుల విషయంలో మాటలు లేవని కంపెనీ మేనేజింగ్ డైరెక్టరే దిగి రావాలని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి పాణ్యం సిమెంట్ ప్యాక్టరీ యాజమాన్యంపై తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం టిడిపి నాయకులు కార్యకర్తలతో కలిసి ప్యాక్టరీ వద్ద నిరసన దీక్షలో కూర్చున్న కార్మికులకు ఎమ్మెల్యే సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాణ్యం



సిమెంటు ప్యాక్టరీపై ప్రత యక్షంగా, పరోక్షంగా వందల కుటుంబాలు అధారపడి ఉన్నాయని కార్యకలాపాలు ప్రారంభించడంలో ఏవేవో సాకులు చెబుతూ కాలయాపన చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్యాక్టరీ సీఈవో ఫోన్ ద్వారా శ్రీనివాసరెడ్డి, పిఎం రఘురామిరెడ్డి ప్రత్యక్షంగా ఎమ్మెల్యేతో మాట్లాడేందుకు యత్నించగా వారిపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. తనకు కాదు సమాధానం చెప్పాల్సింది. నిరసన దీక్షలో కూర్చున్న కారి ్మకులకు మీ ఎండి దిగివచ్చి సమాధానం చెప్పాలని లేదంటే మరోలా ఉంటుందని హెచ్చరించారు. ఇలాగే జాప్యం చేస్తే మరో యాజమాన్యానికి ప్యాక్టరీ అప్పగించేలాగున చర్యలు చేపట్టి కార్యకలాపాలు ప్రారంభింపజేసి కార్మికులకు ఉపాధి కల్పించేలా చుస్తామని భరోసా ఇచ్చారు. కార్మికులకు అతిత్వరలో సమస్యపరిష్కరించేందుకు యత్నిస్తామని ఎమ్మెల్యే హామి ఇచ్చారు. అనంతరం సిమెంట్ నగర్‌లోని చౌకదుకాణంలో లబ్దిదారులకు ఎమ్మెల్యే రేషన్ పంపిణీ చేశారు. రేషన్ సరఫరాపై లబ్దిదారులను అడిగి తెలుసుకున్నారు. బేతంచెర్ల పట్టణంలో సచివాలయం-3ను ఎమ్మెల్యే అకస్మికంగా తనిఖీచేయడం, నూతన భవనం బీటలు బారి కుంగిపోవడం పట్ల ఎమ్మెల్యే గుత్తేదారులపై అగ్రహం వ్యక్తం చేశారు. సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని లేనియెడల చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట మండల టిడిపి నాయకులు యల్ల నాగయ్య, బుగ్గన ప్రసన్నలక్ష్మి, భీమేశ్వర్‌రెడ్డి, మండల అధికారులు, కార్మిక నాయకులు రామసుబ్బయ్య, సిమెంట్ నగర్ టిడిపి నాయకులు సుభాన్, రాముడు, డాక్టర్ మస్తాన్, రవీంద్రనాయక్, పలువురు నాయకులు, కార్యకర్తలు, కార్మికులు ఉన్నారు.

# వెన్నుపోటు.. గొడ్డలివేటు పేటెంట్ జగన్ రెడ్డి దే..!

**: కుంభకోణాల నుంచి ప్రజా దృష్టి మళ్లించడానికే ధర్నాల డ్రామా ఆడుతున్న జగన్ ముఠా..**

**నంద్యాల, జూన్ 2, ప్రభాతవార్త ప్రతినిధి :**





బీసీ సామాజిక వర్గానికి చెందిన జింకా వెంకట నరసయ్య తన బెరైటీస్ మైన్లో జగన్ తాత రాజారెడ్డి కి కొంత భాగస్వామ్యం కల్పిస్తే కృతజ్ఞత లేకుండా మైన్ ఓనర్ ని హత్య చేసి ఆ మైన్ ను రాజారెడ్డి కబ్జా చేశాడుని .. కాంగ్రెస్ ని అడ్డం పెట్టుకొని రూ. లక్షల కోట్లు దోచుకొని, అదే పార్టీకి వెన్నుపోటు పొడిచి వైసీపీ పార్టీని స్థాపించాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారు ఒక ప్రకటనలో పేర్కొన్నారు .ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారు ఒక ప్రకటన విడుదల చేశారని .. ప్రకటనలో వారు మాట్లాడుతూ శివకుమార్ స్థాపించిన వైకాపా పార్టీని కబ్జా చేసి ఫాం శివకుమార్ కు వెన్నుపోటు పొడిచాడుని. ఎత్తుకొని పెంచిన బాబాయ్ ని గొడ్డలి వేటుతో నరికి చంపిన కిరాతకుల్ని కాపాడుతూ రక్త సంబంధానికి వెన్నుపోటు పొడిచాడుని. ఆస్తి కోసం తల్లి, చెల్లిని ఇంటి నుంచి గెంటేసి, కుటుంబ వ్యవస్థకే వెన్నుపోటు పొడిచాడుని. ఐదేళ్ల పాలనలో 85 శాతం హామీలు ఎగనామం పెట్టి ప్రజలకు వెన్నుపోటు పొడిచాడని. మద్యపాన నిషేధంపై మాట తప్పి, మడమతిప్పి విషపూరిత మద్యం పోసి పేదల ఆరోగ్యానికే వెన్నుపోటు పొడిచాడుని . మెగా డీఎస్సీ హామీ పై మాట తప్పి యువతకు వెన్నుపోటు పొడిచాడుని. అన్నక్యాంటీన్లు రద్దు చేసి పేదలను, కార్మికులను వెన్నుపోటు పొడిచాడుని . బీసీ, ఎస్సీ,ఎస్టీ మైనార్టీ సబ్ ప్లాన్ నిధులు లక్ష కోట్లు దారి మళ్లించి సామాజికన్యాయానికి వెన్నుపోటు పొడిచాడు అన్నాడు .కూటమి పాలనలో తొలి ఏడాదిలోనే 70 హామీలు అమలు :మొదటి నెలలోనే రూ.4 వేలు పింఛన్ పెంచి అమలు చేశామని. నెలకు రూ.2720 కోట్లు.. ఏడాదిలో రూ.34 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని. 16,347 పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి... మొదటి సంతకం మాట నిలబెట్టుకున్నామని. దీపం 2 కింద 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని. ఇప్పటికి కోటి సిలిండర్లు ఇచ్చామని. ఈ పథకం కోసం ఏడాదికి రూ.2684 కోట్లు ఖర్చు చేస్తున్నామని. అధికారంలోకి రాగానే రోడ్లపై గుంతలు పూడ్చే కార్యక్రమం చేపట్టామని. ఇప్పటికి రూ.1200 కోట్లు ఖర్చు చేసి 20 వేల కి.మీ రోడ్లు బాగుచేశామని. మత్స్యకారుల సేవలో పథకం ద్వారా రూ.20 వేల ఆర్థిక సాయం కింద రూ.259 కోట్లు ఇప్పటికే అందజేశామని. 203 అన్న క్యాంటీన్లు తెరిచామని. 21 దేవాలయాల్లో నిత్య అన్నదానం ప్రారంభిస్తున్నా మన్నారు. చెత్త పన్ను రద్దు చేశామని. గత ప్రభుత్వం పన్ను వేసింది కానీ...83 లక్షల టన్నుల చెత్త తీయలేదని . ధాన్యం రైతులకు గత ప్రభుత్వం బకాయి పెట్టిన రూ.1674 కోట్లు విడుదల చేశామని. కూటమి ప్రభుత్వంలో రూ.990 కోట్లు పంచాయతీలకు కేటాయింపు చేశామని . రూ.4500 కోట్లతో గ్రామాల్లో 30 వేల పనులకు శ్రీకారం చుట్టామని. 94 కేంద్ర ప్రాయోజిత పథకాల్లో 73 పథకాలు పునరుద్ధరించామని. 202526 బడ్జెట్ లో బీసీల కోసం రూ.47,456 కోట్లు కేటాయించామని. నాయి బ్రాహ్మణుల వేతనాలు రూ.25 వేలకు పెంచామని. చేనేతలకు జీఎస్టీ ఎత్తివేశామని. పవర్ లూమ్స్ 500 యూనిట్లు, హ్యాండ్ లూమ్స్ 200 యూనిట్లకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని. గీత కార్మికులకు 10 శాతం మద్యం షాపుల కేటాయించామని. స్వర్ణకారులకు కార్పొరేషన్ ఏర్పాటు చేశామని. సోలార్ విద్యుత్ పథకంలో బీసీలకు 3 కిలో వాట్లకు గాను మొత్తం రూ.98 వేలు సబ్సిడీ అందిస్తున్నామని. అధికారంలోకి వచ్చి తొలి ఏడాదిలోనే 70 శాతం హామీలు పూర్తి చేసిన ప్రభుత్వం మరోకటి లేదని.. సంక్షేమం అభివృద్ధి సమపాలన లో చేస్తున్న నాయకుడు నారా చంద్రబాబు నాయుడు గారని.. అసలైన వెన్నుపోటు దారుడు జగన్ రెడ్డి అని.. వెన్నుపోటు అంటూ ధర్నాలు చేయడం దొంగే దొంగ అన్నట్లుగా ఉందిని..జగన్ ముఠా దుష్ప్రచారాలు త్రిప్పికొట్టి అభివృద్ధిసంక్షేమాన్ని నిలబెట్టుకోవాలని తెలిపారు.

# ఈనెల 5నుంచి ప్లాస్టిక్ రహిత వినియోగానికి చర్యలు తీసుకోవాలి : జిల్లా కలెక్టరు

**: పిజిఆర్ఎస్‌లో 220 ఫిర్యాదుల స్వీకరణ**

**నంద్యాల, జూన్ 2, ప్రభాతవార్త ప్రతినిధి**

ఈనెల 5నుంచి ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ప్లాసిక్ రహిత వినియోగాన్ని ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అధికారయంత్రాగాన్ని ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో పిజిఆర్ఎస్‌హాలులో ప్రజల ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లా దురతూ వినతులను త్వరగాపరిష్కరించాలని ఆదేశం చారు. సిఎం కార్యాలయ ఫిర్యాదులను పరిష్కరించడంతో పాటు గ్రామ, వార్డు



సచివాలయాల ద్వారా పెండింగ్‌లో ఉన్న సర్వేప్రక్రియను వెంటనే పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టరు ఆదేశించారు. ప్రపంచపర్యావరణ దినోత్సవం సందర్భంగా సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ వినియోగానికి చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను ఆదేశించారు. అటవీశాఖ సహకారంతో జిల్లా వ్యాప్తంగా అధికసంఖ్యలో మొక్కలు నాటి పచ్చదనం పెంచేందుకు కృషి చేయాలన్నారు. పిఎం సూర్యఘర్‌కు సంబంధించి పోర్టల్‌లో వచ్చిన దరఖాస్తులకు అనుమతులు మంజూరు కావడంతో దరఖాస్తుదారులకు రుణాలు మంజూరు చేయాలని ఎల్‌డిఎంను కలెక్టరు ఆదేశించారు. జనాభానిర్వహణలో ప్రభుత్వం సూచించిన తొమ్మిదిప్రశ్నలకు క్యూఆర్‌కోడ్ ద్వారా అభిప్రాయసేకరణ తీసుకోవాలని కలెక్టరు ఆదేశించారు. అందిన వినతులకు సంబంధించి గోస్పాడుకు చెందిన రాజేష్‌కుమార్ తన భూమి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, నంద్యాల సాయిబాబా నగర్‌కు చెందిన పి.లక్ష్మీదేవి తన భర్త ఆర్మీలో పనిచేసినందుకు ఇచ్చిన పొలాన్ని అక్రమంగా రాయించుకున్నారని, ఆభూమిని ఇప్పించాలని విజ ్ఞప్తి చేశారు. ఇందులో 220 మంది సమస్యలపై వినతులు సమర్పించారు. ఈ సమావేశంలో జాయింటుకలెక్టర్ విష్ణుచరణ్, డిఆర్ఓ రామునాయక్, స్పెషల్ డిప్యూటీ

# ఆర్యవైశ్యులు రాజకీయాల్లో.. రాణించాలి

**: అరుణాచలంలో ఆర్యవైశ్య వాసవీ నిత్య అన్నదాన సత్రం ట్రస్ట్ నూతన భవనాలు ప్రారంభించిన రాష్ట్ర మంత్రి టి.జి భరత్**

**కర్నూల్ హాస్పిటల్ జూన్ 2 ప్రభాతవార్త**

ఆర్యవైశ్యులకు ఏ కష్టమొచ్చినా తాను అండగా ఉంటానని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. తమిళనాడు రాష్ట్రంలోని అరుణాచల క్షేత్రంలో ఆర్యవైశ్య వాసవీ నిత్య అన్నదాన సత్రం ట్రస్ట్ నూతన భవనాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి టి.జి భరత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముందుగా మంత్రి దంపతులు అరుణాచల స్వామి, అపీత కుచాంబ దేవి దర్శనం చేసుకున్నారు. అభిషేకం, కుంకుమార్చన చేశారు. ఆ తర్వాత వాసవీ నిత్య అన్నదాన ట్రస్టు భవనాలను మంత్రి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ అరుణాచలం లాంటి గొప్ప పుణ్యక్షేత్రంలో వాసవీ అమ్మవారి నిత్య అన్నదాన ట్రస్టు భవనాలను ప్రారంభించడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. ప్రజలందరూ సంతోషంగా ఉండాలని స్వామి అమ్మవార్లను మనస్ఫూర్తిగా కోరుకున్నానన్నారు. ప్రజలకు సేవ



చేయడంలో ఆర్యవైశ్యులు ఎప్పుడూ ముందు వరుసలోనే ఉంటారన్నారు. ఆపద సమయాల్లో ప్రజలకు అండగా ఉండేందుకు ఆర్యవైశ్య సంఘాలన్నీ ముందుకొస్తాయని పేర్కొన్నారు. రాజకీయాల్లో సైతం ఆర్యవైశ్యులు రాణించాల్సిన అవసరం ఉందన్నారు. దీనివల్ల ప్రజలకు మరింత సేవ చేసేందుకు అవకాశం ఉంటుందని మంత్రి టి.జి భరత్ అన్నారు.తెలుగు రాష్ట్రాలతో పాటు ఎక్కడకు వెళ్లినా ఆర్యవైశ్యులంటే దివంగత నాయకులు రోశయ్య తర్వాత తన తండ్రి టి.జి వెంకటేష్ గుర్తొస్తారన్నారు. రోశయ్య సైతం ఆర్యవైశ్యుల ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత టి.జి వెంకటేష్‌పై పెట్టారని ఆయన గుర్తుచేశారు. ఆర్యవైశ్యులు ఎక్కడున్నా వారికి ఏ కష్టమొచ్చినా తన తండ్రితో పాటు తాను కూడా అండగా ఉంటానని మంత్రి టి.జి భరత్ హామీ ఇచ్చారు. ప్రజలకు సేవ చేయడంలో ఉన్న సంతృప్తి మరెక్కడా దొరకదన్నారు. ప్రజాసేవ చేస్తున్నందుకే ఆ దేవుని ఆశీస్సులు తమపై ఉన్నాయని తాను నమ్ముతున్నట్లు మంత్రి టి.జి భరత్ చెప్పారు. అరుణాచలంలో ఆర్యవైశ్యుల నిత్య అన్నదాన ట్రస్టు భవనాలు ఎంతో బాగున్నా యని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్య నారాయణ గుప్త, మాజీ ఎమ్మెల్సీ పోతుల సునీత, పోతుల సురేష్, వాసవీ సత్ర సమూదాయాల ప్రధాన కార్యదర్శి ఇల్లూరు లక్ష్మయ్య, ఏపీ ఆర్యవైశ్య యువజన సంఘాల అధ్యక్షుడు శభరీష్, బిజెపి యువమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు మిట్ట వంశీ, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటినిర్మాణానికి రూ.5లక్షలు కేటాయించాలి



**- సిపిఐ రాష్ట్ర కార్యదరి ్శ కె.రామక్రిష్ణ**

**నంద్యాల, జూన్ 2, ప్రభాతవార్త**

రాష్ట్రంలోని పేద ప్రజలకు పట్టణాల్లో రెండుసెంట్లు, గ్రామాల్లో 3సెంట్ల స్థలాలివ్వాలని, ఇంటినిర్మాణాలకు రూ.5లక్షలు కేటాయించాలని, సూపర్‌సిక్స్‌హామీలను అమలుచేసే వరకు సిపిఐ పోరాటం ఆగదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎంఎల్ఏ కె.రామక్రిష్ణ ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. నంద్యాల పట్టణంలో గృహలబ్దిదారులతో కలిసి రామక్రిష్ణ స్థానిక టెక్కె మార్కెట్‌యార్డు నుంచి ఎంఆర్ఓ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎంఆర్ఓ కార్యాలయ ఆవరణంలో లబ్దిదారులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట ్రవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర వ్రహిస్తున్నారన్నారు. జూన్12వ తేదీ నాటికి ప్రస్తుత ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తి చేసుకుంటున్నా హామీలను అమలుచేయలేదని విమర్శించారు. గత వైకాపా ప్రభుత్వం సెంటున్నర ఇంటిస్థలాలు 30లక్షల మందికి ఇస్తామని చెప్పి ఎవ్వరికి ఇవ్వలేదన్నారు. రాష్ట్ర కేబినెట్‌లో తీర్మానం చేసి నెలలు గడుస్తున్నా ఇంతవరకు ఇవ్వకపోవడం ఏమిటని నిలదీశారు. ఆరు లక్షలమంది డిఎస్‌సి కోసం ఎదురుచూస్తే 16వేల పోస్టులు వదిలారన్నారు. సూపర్‌సిక్స్ హామీల ఊసేలేదన్నారు. తెలంగాణ మాదిరి రేషన్ దుకాణాల్లో సన్నబియ్యం ఇవ్వాలని రామక్రిష్ణ డిమాండు చేశారు. ఈ కార్య క్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో ఇళ్లులేని 13వేలమందిని గుర్తించా మన్నారు. సచివాలయాల్లో తామే స్వయంగా 2,470మందితో దరఖాస్తుచేయించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయకార్యదర్శి బాబాఫకృద్దీన్, జిల్లా కార్యవర్గ సభ్యులు సుంకన్న, రాధాక్రిష్ణ, సిపిఐ పట్టణ కార్యదర్శి ప్రసాద్, మురళీధర్, సోమన్న, భార్గవ్, డి.శ్రీనివాసులు, మహిళా నాయకురాలు, లక్ష్మీదేవి, సుశీలమ్మ, హరినాథ్ సంజీవులు, శాఖ కార్యదర్శులు హబీబ్, చాంద్‌బాష, హుస్సేనాతో

# జూన్ ఒకటవ తేదీ నుండి మలేరియా నివారణ మాసోత్సవాల నిర్వహణ





**కర్నూల్ హాస్పిటల్ జూన్ 2 ప్రభాతవార్త :**

ఈరోజు కర్నూలు, జూన్ 02:మలేరియా నివారణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు .సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో మలేరియా నివారణ మాసోత్సవాల సందర్భంగా మలేరియా పై అవగాహన కు సంబంధించిన వాల్ పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ ఒకటవ తేదీ నుండి 30 వ తేదీ వరకు మలేరియా నివారణ మాసోత్సవాల నిర్వహణ సందర్భంగా మలేరియా తో పాటు దోమల ద్వారా సంక్రమించే ఇతర వ్యాధులు డెంగ్యూ, చికెన్ గున్యా వ్యాపించకుండా అరికట్టే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.గ్రామాల్లో, పట్టణాల్లో నీటి నిల్వ ఉండే ప్రదేశాల్లో నీరు నిల్వ లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని డిపిఓ, మునిసిపల్ కమిషనర్ లను ఆదేశించారు..వర్షా కాలం మొదలవుతున్నందున పారిశుధ్యం, నీటి ట్యాంక్ ల క్లీనింగ్, క్లోరినేషన్ ప్రక్రియలను చేపట్టాలన్నారు.డోర్ టు డోర్ సర్వే చేస్తున్న సమయంలో ఎక్కడైనా మురుగు కాలువలో నీరు బ్లాక్ అయిన పక్షంలో వెంటనే ఫోటోలను తీసి వెక్టార్ హైజిన్ యాప్ లో అప్లోడ్ చేయాలని, వెంటనే శానిటేషన్ సిబ్బందితో క్లీన్ చేయించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిపిఓ, మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు. 0 నుండి 5 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలకు, గర్భవతులకు ఎవరికైనా జ్వరం లాంటివి ఉంటే వారిని దగ్గరగా ఉండే ఆరోగ్య కేంద్రాలకు తీసుకొని వెళ్లాలని కలెక్టర్ ఐసిడిఎస్ అధికారులను ఆదేశించారు. రోడ్లు మీద గుంతలు ఉన్న చోట నీరు చేరి మలేరియా, డెంగ్యూ వ్యాధులను విస్తరింప చేసే దోమలు గుడ్లు పెట్టే అవకాశం ఉన్నందున అటువంటి చోట నీరు నిల్వ లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. పైప్ లైన్లు లీకేజీ ఉన్న ప్రదేశాల్లో ఫ్లష్ వాటర్ లో మలేరియా, డెంగ్యూ వ్యాధులను విస్తరింప చేసే దోమలు గుడ్లు పెట్టే అవకాశం ఉన్నందున పైప్ లైన్ లీకేజీ సమస్యలు లేకుండా చూసుకోవాలని కలెక్టర్ ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, డిఎంహెచ్ఓ డా. శాంతి కళ, జిల్లా మలేరియా నియంత్రణ అధికారి నూకరాజు, వైద్య సిబ్బంది

# పత్తికొండలో జరిగే వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి-వైకాపా

**వెల్దుర్తి, జూన్2, ప్రభాతవార్త**

జూన్4న పత్తికొండ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించే వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కర్నూలు జిల్లా, వెల్దుర్తి మండల వైకాపా నాయకులు దేశాయ్ సమీర్‌కుమార్‌రెడ్డి, బొమ్మనరవిరెడ్డి అన్నారు. స్థానిక వైకాపా కార్యాలయంలో సోమవారం మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం వైకాపా నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా, మండల వైకాపా నాయకులు, కార్యకర్తలతో కలిసి వెన్నుపోటు దినం కార్యక్రమ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో తెదేపా కల్లబొల్లి మాటలు చెప్పి ప్రజలతో ఓట్లు వేయించుకుందన్నారు. నేడు అధికారంలోకి వచ్చాక ఎన్నికల హామీలను అమలు చేయడం లేదన్నారు. రాష్ట్ర వైకాపా అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపుమేరకు ఈ నిరసన కార్యక్రమం చేస్తున్నామన్నారు. పత్తికొండ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి సారధ్యంలో చేపట్టే వెన్నుపోటు దినం కార్యక్రమానికి వెల్దుర్తి మండలంలోని వైకాపా



శ్రేణులు పత్తికొండకు ఈనెల4న భారీగా తరలివెళ్లి విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా వైకాపా నాయకులు దేశాయి సమీర్‌కుమార్‌రెడ్డి, మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి, జడ్పీటిసి దాదిపోగు సుంకన్న, వెల్దుర్తి సర్పంచ్ ముత్యాల శైలజదేవరాజ్, మండల వైకాపా నాయకులు సూదేపల్లి శరభారెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, కొత్తూరు వెంకటేశ్వరరెడ్డి, బుక్కాపురం శంకర్‌రెడ్డి, నర్సాపురం క్రిష్ణారెడ్డి, పేరేముల రాధాక్రిష్ణారెడ్డి, శ్రీరంగాపురం సుంకిరెడ్డి, చెర్లకొత్తూరు శేఖర్‌చౌదరి, అనిల్‌రెడ్డి, గట్టు ఆరిఫ్, చక్రపాణి రెడ్డి, విక్రమసింహారెడ్డి, క్రిష్ణాపురం యల్లస్వామి, బాలాజి, రహిమాన్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## వెన్నుపోటు దినం నిరసనకు తరలిరావాలి

**– వైఎస్సార్సీపీ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, మండల కన్వీనర్ రామిరెడ్డి పిలుపు**

**హాలహర్వి, జూన్02, ప్రభాతవార్త;** వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమానికి ప్రజలు, వైఎస్సార్సీపీ కార్యకర్తలు తరలిరావాలని వైఎస్సార్సీపీ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, మండల కన్వీనర్ రామిరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండలకేంద్రమైన హాలహర్విలో వెన్నుపోటు దినం కార్యక్రమ వాల్‌పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకే వెన్నుపోటు దినం సందర్భంగా నిరసన తెలపడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అవుతున్నా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మభ్య పెడుతుందన్నారు. ఎన్నికల సమయంలో కూటమి నేతలు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని చెప్పి ప్రజలను మోసం చేసి వెన్నుపోటు పొడిచారని విమర్శించారు. వెన్నుపోటు దినం కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించడం జరుగుతుందన్నారు. ఈనెల 4న వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో జరిగే వెన్నుపోటు నిరసన కార్యక్రమానికి వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు తిప్పారెడ్డి, మల్లికార్జున, క్రిష్ణమూర్తి, శివరాజ్‌గౌడ్, చెన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్‌షాక్‌తో వ్యక్తికి తీవ్ర గాయాలు

**మంత్రాలయం, జూన్ 2, ప్రభాతవార్త:** నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో విద్యుత్‌షాక్‌తో ఓవ్యక్తి తీవ్ర గాయాలపాలయ్యాడు. వివరాల మేరకు నందవరం గ్రామానికి చెందిన ఖాదర్‌భాష అనేవ్యక్తి మంత్రాలయంలో సెంట్రింగ్ పనులు చేయడానికి వచ్చాడు. ఇందులో భాగంగానే సెంట్రింగ్ షీట్‌లను మోసుకొని వెళుతుండగా అకస్మాత్తుగా షీట్‌లకు విద్యుత్‌వైరు తాకి షాక్‌తగిలింది. విద్యుత్‌షాక్‌తో వ్యక్తిఅక్కడే కింద పడిపోయాడు. స్థానికులు గమనించి 108 వాహనానికి సమాచారం అందించారు. అయితే సుమారు గంటసేపు అయినాకూడా 108 వాహనం రాకపోవడంతో గాయాలపాలైన వ్యక్తిని మెరుగైన వైద్యం నిమిత్తం శ్రీమఠం అంబులెన్స్‌లో ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వ్యక్తి ప్రస్తుతంఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

## రేషన్ డీలర్లపై ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవు

**– కర్నూలు జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు ఈసాబాషా**

**ఆదోనిలీగల్, జూన్02, ప్రభాతవార్త;** రేషన్ సరుకుల పంపిణీ విధానంలో రేషన్ డీలర్లపై ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవని కర్నూలు జిల్లా వినియోగదారుల రక్షణ మండలి సభ్యులు, జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు ఈసాబాషా సోమవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. కార్డుదారులు ప్రతినెలా 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు రేషన్ షాపుల్లో రేషన్ పొందవచ్చన్నారు. 65 యేళ్ల పైబడిన వారికి ఇంటికే సరుకులు చేర్పించే సదుపాయాలను ప్రభుత్వం కల్పించిందన్నారు. తూకాల్లో గానీ, రేషన్ పంపిణీ సమయాల్లో గానీ ప్రభుత్వం నియమించిన విధానాల్లో గానీ ఫిర్యాదులు వస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఫిర్యాదుల కోసం ప్రభుత్వం రేషన్ షాపుల ఎదుట బోర్డులు ఏర్పాటు చేసిందని, ఇకపై డీలర్లు బాధ్యతగా రేషన్ సరుకుల పంపిణీ చేయాలన్నారు. రేషన్ షాపుల వద్ద ప్రజలు ఎలాంటి అసౌకర్యానికి గురైనా ఆదోని డివిజన్ వినియోగదారుల రక్షణ మండలి సెల్ నంబర్‌లు 9014251444, 9014238444 సంప్రదించాలన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**– ఎంపీడీఓ వరలక్ష్మి**

**హాలహర్వి, జూన్02, ప్రభాతవార్త;** మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఎంపీడీఓ వరలక్ష్మి అన్నారు. సోమవారం స్థానిక వెలుగు కార్యాలయంలో యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు వృత్తి నైపుణ్యం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. పొదుపు సంఘాల ద్వారా తీసుకున్న రుణాలతో చిరు వ్యాపారాలు చేసుకుంటూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. అలాగే మానసిక ప్రశాంతత కోసం యోగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం శివయ్య, సీసీలు ఆంజనేయులు, నరసింహా తదితరులు పాల్గొన్నారు.

## వికసిత కృషి సంకల్ప అభియాన్‌లో రైతులకు శాస్త్రవేత్తలచే అవగాహన

**– రైతులు వ్యవసాయరంగంలో రాణించాలని పిలుపు**

**గడివేముల, జూన్02, ప్రభాతవార్త;** కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖ మరియు భారత వ్యయసాయ పరిశోధన మండలి ఆధ్వర్యంలో కృషి విజ్ఞాన కేంద్రం యాగంటిపల్లె ద్వారా వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం మండలంలోని దుర్వేసి, గడిగరేవుల, కొరటమద్ది గ్రామాల్లో సోమవారం నిర్వహించారు. మండల వ్యవసాయాధికారి హేమసుందర్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టారు. రైతులు శాస్త్రీయ సలహాలు పాటించి పెట్టుబడి ఖర్చు తగ్గించుకుని వ్యవసాయం లాభసాటిగా మార్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి శాస్త్రవేత్త డా. సూగన్న, కేవీకే శాస్త్రవేత్త రమణయ్య పాల్గొని మాట్లాడారు. ఖరీఫ్ ముందు చేపట్టాల్సిన సన్నద్ధత కార్యక్రమాలపై వివరించారు. ఇందులో భూసార ఆధారిత ఎరువుల యాజమాన్యం మరియు ప్రస్తుతం పంటల్లో వేయాల్సి ఎరువులు మోతాదును వివరించారు. కంది, వరి, సోయాబీన్, జొన్న పంటల్లో సస్యరక్షన చర్యలైన విత్తనశుద్ధి, తెగుళ్లు, పురుగుమందులు యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. రైతులు వ్యవసాయరంగంలో రాణించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఓ హేమసుందర్‌రెడ్డి, గడిగరేవుల సర్పంచ్ రామమోహన్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## మెగా జాబ్‌మేళాకు విశేష స్పందన

**– నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యం**

**– ఫాదర్ కోలా విజయరాజు**

**ఆదోనిలీగల్, జూన్02, ప్రభాతవార్త;** ఆదోని ఆర్‌సీఎం చర్చి రెవరెండ్ ఫాదర్ కోలా విజయరాజు ఆధ్వర్యంలో పట్టణంలోని పరిశుద్ధ బాలయేసు మండిగిరి చర్చిలో సోమవారం నిరుద్యోగ యువతీ, యువకులకు జాబ్‌మేళా సదస్సులు నిర్వహించారు. ఈ మెగా జాబ్‌మేళాకు నిరుద్యోగుల నుంచి విశేష స్పందన లభించింది. కీ.శే. గలల జోజప్ప గారి జ్ఞాపకార్థంగా ఈ జాబ్‌మేళా నిర్వహించినట్లు ఫాదర్ కోలా విజయరాజు తెలిపారు. ఆదిత్య బిర్లా సన్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ జాబ్‌మేళాలో దాదాపు 125 మంది యువతీ, యువకులు పాల్గొన్నట్లు తెలిపారు. ఇంటర్వ్యూలకు హాజరైన నిరుద్యోగ యువతీ, యువకలు దాదాపు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు కంపెనీ యాజమాన్యం తెలిపింది. అంకితభావంతో ఉపాధి లభించిన అనంతరం విధులు నిర్వర్తించాల్సి ఉంటుందన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యమని ఫాదర్ కోలా విజయరాజు తెలిపారు. హాజరైన యువతీ, యువకులందరికీ మధ్యాహ్న భోజన వసతిని చర్చి ప్రాంగణంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఫెవరేట్ ఫాదర్ జార్జ్, టీచర్ అంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్షయరహిత సమాజాన్ని నిర్మిద్దాం

**కొత్తపల్లె, జూన్ 2, ప్రభాతవార్తః** క్షయ రహిత సమాజాన్ని నిర్మిద్దామని డాక్టర్ హాకిం టిబి సూపర్‌వైజర్ చెరకు రవికుమార్ అన్నారు. వారు సోమవారం మండల పరిధిలోని పెద్దగుమ్మడాపురం నందు టిబి ముక్తుఅభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ టిబి ముక్తఅభియాన్ కార్యక్రమం టిబి రహిత భారతదేశంగా మార్చడమేనని తప్పిపోయిన కేసులను గుర్తించడం, క్షయవ్యాధి మరణాలు తగ్గించడం, కొత్త ఇన్‌ఫెక్షన్‌లను నివారించడం ప్రయత్నాలు వేగవంతం చేయడం ముఖ్యఉద్దేశం అన్నారు. టిబి రహిత సమాజాన్ని నిర్మించాలని ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సిహెచ్‌ఓ వాణి, హెల్త్ అసిస్టెంట్ ఉమా మహేశ్వరీ, సిబ్బంది అయేషా, నాయక్, సంచారవాహన సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు నీటి సరఫరాకు అంతరాయం

**బనగానపల్లె, జూన్ 2, ప్రభాతవార్తః** బనగానపల్లె పట్టణంలోని భానుముక్కల వాసులకు మంగళవారం నీటి సరఫరాకు అంతరాయం కలుగునట్లు డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సతీష్‌కుమార్‌రెడ్డి నేడుబాలికల హైస్కూల్ వద్ద వున్న గ్రామ పంచాయితీ పంపు పరిశుభ్రం చేయనున్నట్లు చెప్పారు. ఈక్రమంలో ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు నీటి సరఫరా రాంభూపాల్ నగర్ ఏరియా, తెలుగేపేట, ఎస్టీ అర్బన్ కాలనీ, వడ్డేపేట, నాలుగుస్థంబాల వీధి, అమ్మవారిశాల ఏరియా, నాయక్ వాడి మసీదు ఏరియాలకు నీటి సరఫరా

## పేదలకు ఇంటిస్థలాలు ఇవ్వాలి

**కర్నూలు విద్య, జూన్ 2, ప్రభాతవార్తః** పేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు ఇంటిస్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు కేటాయించాలని సిపిఐ మండల కార్యదర్శి కేతం వెంకటశివుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామిలు, సూపర్ సిక్స్ పథకాలు అమలుచేసేంతవరకు సిపిఐ ప్రజల తరుపున పోరాటం చేస్తుందన్నారు. గతంలో దాదాపు 300 ఇళ్ళస్థలాల అర్జీలు ఇవ్వడం జరిగిందన్నారు. అప్పటి నుండి ఇప్పటి వరకు ప్రభుత్వం నుండి ఎటువంటి స్పందన లేదని అర్హులైన లబ్దిదారులను గుర్తించి ఇళ్ళస్థలాలు మంజూరు చేయాలని సోమవారం మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఉమారాణికి డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో శాఖ కార్యదర్శి భీమలింగం, లింగమయ్య, మహేష్, వెంకటలింగం, జయరాం తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ అడుగుజాడల్లో పయనించాలి

**–జనసేనసభ్యత్వ కార్డులను పంపిణీ చేసిన జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ మెంబర్ నాయకల్లు బాబ్జి**

**వెల్దుర్తి, జూన్2, ప్రభాతవార్త**




జనసేన అధ్యక్షులు, ఏపి డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ అడుగుజాడల్లో జనసేన శ్రేణులు నడుచుకోవాలని కర్నూలు జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ మెంబర్ నాయకల్లు బాబ్జి పిలుపునిచ్చారు. స్థానిక జాతీయ రహదారిలోని టి-20 ధాబాలో జనసేన పార్టీసభ్యత్వ కార్డులను జనసేన కార్యకర్తలకు నాయకల్లు బాబ్జి పంపిణీ చేశారు. ఈ సభ్యత్వంతో ప్రమాదభీమా రూ.5లక్షలు, గాయపడితే వైద్యసేవలకై రూ.50వేలు వస్తాయన్నారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు బాబ్జి మాట్లాడుతూ ఏపిలో టిడిపి-జనసేన కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది, పీడ విరగడై ఏడాది పూర్తవడంతో ఈనెల4న రాష్ట్రవ్యాప్త సంబరాలు జరుపుకోవాలని పార్టీ అధిష్టానం నిర్ణయించిందన్నారు. రాష్ట్ర, జిల్లా నాయకత్వం పిలుపుమేరకు మనమంతా సంబరాలు జరుపుకోవాలని ఆయన సూచించారు. ఈ మేరకు పార్టీ నాయకులు, వీరమహిళలు సైతం ఈ కార్యక్రమం గ్రామ గ్రామాన పండుగ జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు క్రిష్ణాపురం సత్యంరెడ్డి, మల్లెపల్లిరాజు, సురేష్, రాముడు, గోవర్ధనగిరి రవి, శేఖర్, పూలరంగడు, పుల్లగుమ్మి తిరుమలేష్, హనుమంతు, రత్నపల్లి రమణ, నార్లాపురం మాలిక్‌బాష, వెల్దుర్తి జాకీర్‌బాష, షఫి, బాబు, రమేష్, నర్సాపురం రామాంజి, సూదేపల్లి చిన్న, చంటి తదితరులు పాల్గొన్నారు.

## 2025-26 విద్యాసంవత్సరం నుండి ఈ డ్యాయల్ మేజర్ విధానానికి డిగ్రీ కోర్సులు

**కర్నూలు విద్య, జూన్ 2, ప్రభాతవార్తః** 2025-26 విద్యాసంవత్సరం నుండి ఈ డ్యాయల్ మేజర్ విధానానికి మారనున్న డిగ్రీ కోర్సులకు సంబంధించి విధి విధానాలను విద్యార్థులకు తెలియజేయడం ద్వారా వారిని అయా కోర్సుల ఎంపికకు ప్రోత్సహించాల్సిందిగా రాయలసీమ యూనివర్శిటి వైస్ ఛాన్సులర్ ఆచార్య వి వెంకటబసవరావు సూచించారు. డ్యుయేల్ మేజర్ కోర్సులకు సంబంధించి వర్శిటి అనుబంధంగా ఉన్న డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్స్‌తో సోమవారం వీసీ కాన్ఫరెన్స్‌హాల్‌లో జరిగిన సమావేశంలో ఆయన వివరించారు. డ్యాయేల్ మేజర్ సబ్జెక్టులుగా కళాశాలలు అందించే కోర్సులకు ఏపీ రాష్ట్ర ఉన్నత విద్యామండలి వారి వెబ్‌సైట్ ద్వారా ధరఖాస్తు చేసుకోవాలన్నారు. జూన్ 7 నుంచి ధరఖాస్తు రుసుం రూ.5 వేలు చెల్లించి కళాశాలలకు ధరఖాస్తు సమర్పించాల్సి ఉంటుందన్నారు. రూ.2 వేల అపరాద రుసుంతో ఈనెల 10వ తేది వరకు, రూ.5 వేల అపరాద రుసుంతో 12వ తేది వరకు అవకాశం ఉంటుందన్నారు. 14 ధరఖాస్తులు పరిశీలించి 15వ తేదిన తగిన ఉత్తర్వులు ఉన్నతవిద్యామండలి జారీచేస్తుందన్నారు. కార్యక్రమంలో వర్శిటి రిజిస్ట్రార్ డాక్టర్ బి విజయ్‌కుమార్ నాయుడు, సిడిసి డీన్ అచార్య పివి సుందరానంద్, కంట్రోలర్ అఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్లుతో పాటు వివిధ అనుబంధ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

## తమ భూమిని ఆన్‌లైన్‌లో ఎక్కించండి

**వెల్దుర్తి, జూన్2, ప్రభాతవార్త**

తమకు వంశపారంపర్యగా సంక్రమించిన వ్యవసాయ భూమిని ఆన్‌లైన్‌లో ఎక్కించాలని కోరుతూ వెల్దుర్తికి చెందిన మహిళ రైతు బెస్తరేణుక సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాపరిష్కారవేదికలో తహశీల్దార్ చంద్రశేఖర్‌వర్మకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ మామ నుంచి తన భర్తకు తన భర్త ద్వార తనకు సంక్రమించిన సర్వేనెంబర్ 420/3లో 1.43 సెంట్లు వ్యవసాయ భూమి తమ అనుభవంలోనే ఉందన్నారు. తామే సాగు చేసుకుంటున్నామన్నారు. అయితే తమకు చెందిన వ్యవసాయ భూమిని బెస్త శ్రీనివాసులు పేరు మీద ఆన్‌లైన్‌లో ఉందన్నారు. ఆ పేరును తొలగించి తన పేరున ఆ భూమిని ఆన్‌లైన్‌లో ఎక్కించాలని కోరుతూ తహశీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చానన్నారు. ఈ విషయంపై తహశీల్దార్ చంద్రశేఖర్‌వర్మ స్పందిస్తూ విచారించాలని వీఆర్వో పద్మకు సూచించారు. అదేవిధంగా పలు సమస్యలపై ధరఖాస్తులు ఈ ప్రజాపరిష్కారవేదికలో బాధితులు ఇచ్చినట్లు సమాచారం.

## సూపర్‌సిక్స్‌హామీలతో పాటు ఇల్లు నిర్మించి ఇవ్వాలి

**ఆలూరు రూరల్, జూన్ 2, ప్రభాతవార్త**

ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో భాగంగా సూపర్‌సిక్స్‌పథకాలను అమలు చేయడంతో పాటు ఇంటిస్థలం అందించి ఇల్లునిర్మించి ఇవ్వాలని సిపిఐ మండల నాయకులు కోరారు. సిపిఐ ఆధ్వర్యంలో రాష్ట్ర సమితి పిలుపుమేరకు ఆలూరు పట్టణంలో సోమవారం అతిథిగృహం నుంచి ర్యాలీగా రెవెన్యూ కార్యాలయం వరకు చేరుకుని ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎఐటియుసి తాలుకా కార్యదర్శి రంగన్న అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా హాజరైన బికెంఎయు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె.భూపేష్, సిపిఐ మండల కార్యదర్శి రామాంజనేయులు మాట్లాడుతూ ఇల్లులేని నిరుపేదలకు గ్రామీణ ప్రాంతాల్లో మూడుసెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్ల స్థలం ఇవ్వాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా ఇంటినిర్మాణం కోసం రూ.5లక్షలు ఇవ్వాలన్నారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు వి.చంద్రకాంత్‌రెడ్డి, చాపలగోపాల్, సిద్దేశ్వరశాఖ కార్యదర్శి సిద్దలింగపెద్దహోతూరు, గ్రామకార్యదర్శి రాముడు, పొనూన్నరువలి, తొలిసమ్మ, లక్ష్మీ ఉలిగప్ప, కాదర్‌బాష, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## న్యూక్లియర్ జూనియర్ కళాశాలలో ఉత్తమర్యాంకులు

**నంద్యాల, జూన్ 2, ప్రభాతవార్త**

జెఇఇ అడ్వాన్స్డ్ ఫలితాలలో న్యూక్లియస్‌జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమర్యాంకులు సాధించారు. న్యూక్లియస్ కళాశాల కరస్పాండెంట్ ఎస్.మురళీధర్‌రెడ్డి మాట్లాడుతూ న్యూక్లియస్ కళాశాల నుంచి ఒసి కేటగిరిలో అనీషా తబసుమ్10,280 ర్యాంకు, ఎస్‌సి కేటగిరిలో ఎస్.లిఖిత 1145ర్యాంకు, టి.ప్రదీప్ 2949(ప్రిపరేటరీర్యాంక్), కె.సతీష్4610(ప్రిపరేటరీర్యాంక్), ఎస్.అమూల్య 5486(ప్రిపరేటరీర్యాంక్) ఐఐటి ర్యాంకులు సాధించారన్నారు. కళాశాల డైరెక్టర్ వాసుదేవరెడ్డి మాట్లాడుతూ గతంలో ప్రకటించిన జెఇఇ మెయిన్స్ ఫలితాల్లోను న్యూక్లియస్ కళాశాల నుంచి పలువురు నిట్‌లో సీట్లు సాధించే అవకాశముందన్నారు. రాబోయే నీట్ ఫలితాల కీ పరిశీలించిన తర్వాత న్యూక్లియర్ కళాశాల ఐదు మెడికల్ సీట్లు సాధించే అవకాశముందని ఆయన తెలిపారు.

## 5న జాబ్ మేళా

**బనగానపల్లె, జూన్ 2, ప్రభాతవార్తః**

బనగానపల్లె కేజీఆర్ డిగ్రీ కళాశాలలో ఈనెల 5న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల కరస్పాండెంట్ కంకర రామచంద్రారెడ్డి తెలిపారు. ఈసందర్భంగా కరస్పాండెంట్ కె రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి శ్రీకాంత్‌రెడ్డిలు తెలిపారు. జాబ్ మేళాకు 15 ప్రైవేట్‌కంపెనీలకు చెందిన ప్రతినిధులు పాల్గొంటారని చెప్పారు. ఈజాబ్‌మేళాలో పాల్గొనడానికి 10వ తరగతి, ఐటిఐ, డిప్లొమో, ఇంటర్ డిగ్రీ, బిటెక్, బిఫార్మసీ, ఎం ఫార్మసీ మరియు పిజీ పూర్తిచేసిన అభ్యర్థులు అర్హులు అన్నారు. జిల్లాలోని యువతీ యువకులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. దీనికి సంబంధించిన ఇతర వివరాలకు 8688651650, 9705998056 నంబర్లకు, నైపుణ్యం ఏపీ గవర్నమెంట్ఇన్ సంప్రదించాలని తెలిపారు. కేజిఆర్ ప్రిన్సిపాల్ సదానందమూర్తి తెలిపారు.

## నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలి

**– తహసీల్దార్ కార్యాలయం ముందు సీపీఐ నాయకుల ధర్నా**

**దేవనకొండ, జూన్02, ప్రభాతవార్త;**




ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేసి నిరుపేదలకు రెండు సెంట్ల ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.మద్దిలేటి శెట్టి, సీపీఐ మండల కార్యదర్శ ఎం.నరసారావు డిమాండ్ చేశరు. సోమవారం సీపీఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు దేవనకొండలోని సీపీఐ కార్యాలయం నుంచి తమసీల్దార్ ఆఫీసు వరకు ర్యాలీగా వచ్చి ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి వడ్డే రాజశేఖర్ అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధిఆరంలోకి వచ్చిన వెంటనే నిరుపేదలకు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు ఇళ్ల స్థలాల నిర్మాణం కోసం కేటాయించి, రూ.5 లక్షలు నిర్మాణానికి మంజూరు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. నేటికీ ఆ హామీని అమలు చేయలేదన్నారు. అలాగే ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ పథకాలంటూ ఊదరగొట్టిన కూటమి ప్రభుత్వం గద్దెనెక్కిన తర్వాత వాటిని అమలు చేయడంలో కాలయాన చేస్తోందన్నారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ప్రసాద్, శేఖర్, అశ్వద్ధామ, బాలాజీ, నరసింహులు, మునిస్వామి, కోదండ, రమేష్, జహంగీర్‌బాషా, మహమ్మద్, రాము, ధర్మరాజు, చంటి, పెద్ద రంగన్న తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**చాగలమర్రి, జూన్ 2 ప్రభాతవార్త:**



సీజనల్‌వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆళ్లగడ్డ డివిజన్ మలేరియా సబ్‌యూనిట్ అధికారి వై.శివచంద్రరెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని డి.వనిపెంట సచివాలయపరిధిలోని చెంచుగూడెంలో సీజనల్ వ్యాధులైన డెంగ్యూ మలేరియా, చికున్‌గున్యా, విషజ్వరాలు ప్రబలకుండ ఆల్ఫాసైబర్ మెత్రిన్ మందు లను స్ప్రే చేయించారు. ఈ సందర్భంగా ఆయన వైద్యసిబ్బందితో కలిసి ఇంటింటికివెళ్లి ఇంటిపరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. రాత్రి వేళ దోమతెరలు వాడాలని, పరిసర ప్రాంతాల్లో మురికినీటి కుంటలు లేకుండ చూసుకున్నప్పుడే దోమ లనివారణ సాధ్యమవుతుందని తెలిపారు. జ్వరాలు సంభవించినపుడు వెంటనే ఆసుపత్రిలో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జి.వెంకటేశ్వర్లు, కెవి.సుబ్బరాయుడు, హెల్త్ అసిస్టెంట్లు కెవి.రాముడు, ఎం.మనోహర్, ఎఎన్ఎం సంధ్య, ఆశాకార్యకర్తలు పుష్పలత, వెంకటేశ్వరి, కామేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## నెల్లిబండలో క్షయవ్యాధి నిర్ధారణ పరీక్షలు

**– కార్యక్రమాన్ని తనిఖీ చేసిన డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ రఘురామిరెడ్డి**


**దేవనకొండ, జూన్02, ప్రభాతవార్త:**



మండలంలోని నెల్లిబండ గ్రామంలో సోమవారం వైద్యాధికారి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో టీబీ ముక్తభారత్ వంద రోజుల కార్యక్రమంలో భాగంగా టీబీ నిర్ధారణ కోసం గల్ల పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ రఘురామిరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం ఉన్న వారు గల్లలో తెమడ, రక్తం పడడం, ఛాతిలో నొప్పి, ఆయాసం, శ్వాస ఆడకపోవడం, బరువు తగ్గడం, ఆకలి మందగించడం, శరీరంలో ఇతర భాగాల్లో వాపు, కణితలు ఉన్న వారు పై తప్పనిసరిగా గల్ల పరీక్ష చేయించుకోవాలన్నారు. టీబీ సోకిన వారికి ప్రభుత్వం ఉచితంగా మందులను సరఫరా చేయడంతో పాటు రూ.1000 ప్రోత్సాహకంగా అంద జేస్తుందన్నారు. ఆరు నెలలపాటు క్రమం తప్పకుండా మందులు వాడి, మంచి పౌష్టికాహారం తీసుకుంటే జబ్బు నయమవుతుందన్నారు. ఈనెల 4వ తేదీన పి.కోటకొండ గ్రామంలో, 6వ తేదీన తెర్నెకల్ గ్రామంలో ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, స్థానిక నాయకుడు మల్లికార్జునగౌడ్, టీబీ సూపర్‌వైజర్ వీరన్న, ఆరోగ్య పర్యవేక్షకుడు మద్దిలేటి, ఆరోగ్య కార్యకర్త సుజాత, ఎంఎల్‌హెచ్‌పీ పెద్దలక్ష్మి, టీబీ ల్యాబ్ టెక్నీషియన్ దాదావలి, నాగన్న, 104 సిబ్బంది, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## భూసారపరీక్షలు ఎరువుల మోతాదుపై రైతులకుఅవగాహన

**చాగలమర్రి, జూన్ 2, ప్రభాతవార్త:**



భూసారపరీక్షలు, పంటలలో వేసే ఎరువుల మోతాదుపై కేంద్ర వ్యవసాయమంత్రిత్వశాఖ, భారత వ్యవసాయపరిశోధన మండలి సంయుక్తంగా కృషివిజ్ఞానకేంద్రం యాగంటిపల్లె శాస్త్రవేత్త బాలరాజుల ఆధ్వర్యంలో వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సోమవారం మండలంలోని ముత్యాలపాడు, కదిరిపురంతండా, పెద్దవంగలి గ్రామాల్లో రైతు సభలు నిర్వహించి ఖరీఫ్ ముందు చేపట్టాల్సిన సన్నద్ధత కార్యక్రమాలపై వివరించారు. పచ్చిరొట్టె పైర్లు, జీవనియంత్రణ పద్ధతులు పాటించి నాణ్యమైన విత్తనాలను వాడి అధికదిగుబడులు పొందాలన్నారు. సస్యరక్షణ చర్యలైన విత్తనశుద్ధిపై వ్యవసాయశాఖ అందిస్తున్న ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ఉద్యానపంటల్లో ప్రస్తుతం చేపట్టాల్సిన యాజమాన్యపద్ధతులను వివరించారు. మేలైన పశుపోషణ యాజమాన్యం చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిఏఆర్, ఐఐఎమ్ఆర్ శాస్త్రవేత్త డా.శ్రీనివాస్, కెవికె శాస్త్రవేత్త డి.బాలరాజు, చాగలమర్రి మండల వ్యవసాయాధికారి రంగనేతాజీ, డిఆర్ఎస్ నంద్యాల ఎడిఏ చెన్నయ్య, ఎఓ ప్రభావతమ్మ, పశుసంవర్ధశాఖ నుంచి దీపాకుమారి, ఆత్మ నుంచి హరిబాబు, ఎపిఎన్‌సిఎఫ్ నుంచి నరేష్, విఏఏ, విహెచ్‌ఏలు నవీన్‌కుమార్‌రెడ్డి, ఉమా, జయకృష్ణ, సర్పంచ్‌లు, రైతులు పాల్గొన్నారు.


## హోరాహోరీగా రాతిదూలం పోటీలు



**చాగలమర్రి, జూన్ 2, ప్రభాతవార్త:**

మండలంలోని రాంపల్లె గ్రామంలో సీతారాముల ధ్వజశిఖరప్రతిష్ఠ మహోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన రాష్ట్రస్థాయి రాతిదూలం పోటీలను టిడిపి నాయకులు కాటసానిరామిరెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ బండలాగుడు పోటీలు హోరాహోరీగా సాగాయి. గెలుపొందిన వృషభరాజముల యజమానులకు మొదటి బహుమతి రూ.60వేలు, రెండవ బహుమతి రూ.45వేలు, మూడవ బహుమతి రూ.30వేలు, నాలుగవ బహుమతి రూ.20వేలు నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా విగ్రహప్రతిష్ఠ



**చాగలమర్రి, జూన్ 2, ప్రభాతవార్త:**

మండలంలోని రాంపల్లె గ్రామంలోని కోదండరామాలయంలో సీతారాముల లక్ష్మణ విగ్రహ ధ్వజశిఖర ప్రతిష్ఠ మహోత్సవం సోమవారం వేదపండితులు, దాత కాటసానిరామిరెడ్డి గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సీతారాముల కళ్యాణం అత్యంతవైభవంగా నిర్వహించి ధ్వజవిగ్రహప్రతిష్ఠలకు ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆళ్లగడ్డ టిడిపి యువనాయకులు భూమాజగత్‌విఖ్యాతరెడ్డి హాజరై ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వేదపండితులు ఆయనను సన్మానించి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించి సత్కరించారు. భక్తులకు నిర్వాహకులు అన్నప్రసాదవితరణ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ కాటసానిలక్ష్మిదేవి, టిడిపి మండల కన్వీనర్ నరసింహారెడ్డి, టిడిపి నాయకులు రమణారెడ్డి, లక్ష్మిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, హుసేన్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, నరేంద్రరెడ్డి, రామక్రిష్ణారెడ్డి, దాతలు గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండ ఆళ్లగడ్డ రూరల్ సిఐ మురళీధర్‌రెడ్డి, ఎస్ఐ సురేష్, ఎఎస్ఐ నబీసాహెచ్ ప్రతిష్ఠ ఉత్సవాల్లో పాల్గొని బందోబస్తు నిర్వహించారు.

# ఒక టీకప్పు నీటిలో మలేరియా జీవి పుట్టే అవకాశం

**-జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా**




**నంద్యాల, జూన్ 2, ప్రభాతవార్త ప్రతినిధి:** ఒక టీకప్పు నీటిలో మలేరియా జీవి పుట్టే అవకాశం ఉండటంతో నీరు నిల్వలేకుండ చూడాలని జిలా కలెక్టరు జి.రాజకుమారి సూచించారు. జూన్ 2నుంచి 30వరకు నిర్వహిస్తున్న మలేరియా నివారణ మాసోత్సవాలను విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం కలెక్టరేట్‌లో మలేరియా నిర్మూలనకు సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. మలేరియానిర్మూలన మాసోత్సవాలు, జాతీయ క్షయనిర్మూలనపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ చెత్తాచెదారం ఎక్కడపడితే అక్కడవేసి పరిసరాలను అపరిశుభ్రం చేయకుండ ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పంచాయతీరాజ్, మున్సిపల్ సిబ్బంది, పబ్లిక్‌హెల్త్, ఆర్‌డబ్ల్యుఎస్, వైద్యాధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. రహదారిగుంతలు టైర్లు, నిరూపయోగంగా ఉన్న కూలర్లలో నీరు నిల్వలేకుండ చూడాలన్నారు. ప్లాస్మోడియం పరాన్నజీవి నీటిలో పుట్టే అవకాశమున్నందున ఎక్కడ నీరు నిల్వలేకుండ చర్యలు తీసుకోవాలని సూచించారు. మలేరియాను పూర్తిస్థాయిలో నిర్మూలించేందుకు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ర్యాపిడ్‌కిట్లు అందుబాటులో ఉండేలా చర్యలుతీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. క్షయనిరూ ్మలనకు సంబంధించి 2030నాటికి క్షయను అంతంచేసేందుకు చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులను ఆదేశించారు. జిల్లాలో ఇప్పటి వరకు 2లక్షల మందికి టిబిపరీక్షలు నిర్వహించగా వెయ్యిమందికి నిర్ధారణ కాగా అవసరమైన వైద్యసేవలు అందించామన్నారు. ప్రధానమంత్రి టిబి ముక్త్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా టిబి కేసులను గుర్తించి చికిత్స అందించేందుకు చొరవ చూపాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జాయింటుకలెక్టర్ విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, డిప్యూటీ కలెక్టర్లు, డిఎం అండ్ హెచ్‌ఓ వెంకటరమణ, వైద్యసిబ్బంది, పాల్గొనా ్నరు.

# టిబి వ్యాధిపై అపోహలు అవసరం లేదు

**- మండల వైద్యాధికారిణి డా.గోవిందమ్మ**



**మంత్రాలయం, జూన్ 2, ప్రభాతవార్త:** ప్రజలకు టిబి వ్యాధిపై అపోహలు అవసరం లేదని, టిబివ్యాధి ప్రాణాంతకం కాదని కావున ఎవరుకూడా భయపడాలి ్సన అవసరం లేదని మండల వైద్యాధికారిణి డా.గోవిందమ్మ అన్నారు. సోమవారం మండల పరిధిలోని వగరూరు గ్రామంలోని ప్రజలకు టిబి వ్యాధిపై ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ గ్రామంలో సుమారు 15మందిని టిబి వ్యాధిగ్రస్తులుగా గురి ్తంచామన్నారు. వీరికి నిర్భయ వాహనంలో గళ్ళ పరీక్షలు చేశామన్నారు. టిబి ఛాంపియన్ ద్వారా ప్రజల్లో నెలకొన్న అపోహలను తొలగించినట్లు తెలిపారు. కావున ఎవరుకూడా ఈ వ్యాధిపై అపోహలు పడాలి ్సన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి రెహమత్, ఏఎన్ఎం అహల్య అశావర్కర్లు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు ఇంటిస్థలాలు మంజూరు చేయాలి




**మంత్రాలయం, జూన్ 2, ప్రభాతవార్త:** మంత్రాలయం నియోజకవర్గంలోని అర్హులైె నిరుపేదలకు ఇంటిస్థలాలు ప్రభుత్వం మంజూరు చేయాలనిసిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మంత్రాలయంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు. పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్ల చొప్పున ప్రభుత్వం హామీ మేరకు ఇంటిస్థలాలు మంజూరుచేసి ఆదుకోవాలన్నారు. అదేవిధంగా ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలుఋణాన్ని కూడా ఇవ్వాలన్నారు. అనంతరం తహశిల్దార్ రవికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు థామస్, రాజు, ఈరన్న, ప ంపాపతి, గాబ్రియేలు, కుబేరుడు, నూర్జబేగం, హనుమంతు, వీరేష్, బలరాం తదితరులు పాల్గొన్నారు.

# దూషిస్తున్న డిఇపై చర్యలు లేకపోతే పనులు నిలిపివేస్తాం

**-మున్సిపల్ చైర్‌పర్సన్, మున్సిపల్ అసిస్టెంట్ కమీషనర్ ఇంజనీరు హామీతో ధర్నా విరమణ**



**నంద్యాల, జూన్ 2, ప్రభాతవార్త ప్రతినిధి:** మున్సిపల్ ఇంజనీరింగు కార్మికులను దూషిస్తూ బాసిజం దూషిస్తూ అసభ్య పదజాలాన్ని వినియోగిస్తూ వేధిస్తున్న డి నాగభూషణంరెడ్డి తీరుపై విసిగిపోయిన మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు చర్యలు తీసుకోవాలని సోమవారం నిరసనకు దిగారు. ఇందులో భాగంగా నంద్యాల మున్సిపల్ కార్యాలయం ఎదుట గంటపాటు ధర్నా నిర్వహించి అనంతరం సమస్యను మున్సిపల్ చైర్‌పర్సన్ మాబున్నిసా, అసిస్టెంట్ కమీషనర్, మున్సిపల్ ఇంజనీరు దృష్టికి తీసుకువెళ్లగా వారు సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో నిరసనను విరమించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవాధ్యక్షులు కె.మహమ్మద్‌గౌస్, సిఐటియు పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్, యూనియన్ జిల్లా కన్వీనర్ భాస్కరాచారి, యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు రామాంజనేయులు, రంగనాథ్‌లు మాట్లాడుతూ నంద్యాల మున్సిపాల్టీలో 35సంవత్సరాలుగా ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న వాల్వ్ ఆపరేటర్స్, స్ట్రీట్‌లైట్, డ్రిస్టిబ్యూషన్‌వర్కర్స్, పంపుహౌస్, పార్కులలో పనిచేస్తున్న కార్మికులు, ఆఫీసులో పనిచేస్తున్న కార్మికులు, కంప్యూటర్ ఆపరేటర్లు, వర్కింగ్ ఇన్‌స్పెక్టర్లు అధికారులు చెపి ్పనట్లు నడుచుకుంటూ అన్ని పనులు చేస్తున్నారన్నారు. ఏడాది క్రితం వచ్చిన డిఇ నాగభూషణంరెడ్డి కార్మికులందరినీ తీవ్రంగా దూషిస్తూ అసభ్యంగా మాట్లాడటంతో మున్సిపల్ కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడే స్థితిలో ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో ఈ అంశాన్ని పలుమార్లు మున్సిపల్ కమీషనర్ తదితరులకు చెప్పినా ప్రయోజనం లేదన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే కార్మికులు తీసుకునే నిర్ణయాలతో ప్రజలకు ఇబ్బందులు కలిగితే మున్సిపల్ అధికారులు, కౌన్సిల్ బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌వర్కర్స్ యూనియన్ నాయకులు ఆదాము, రామక్రిష్ణ, సిద్దయ్య, మురళి, ప్రసాదు, సతీష్, బాలరంగయ్యతో పాటు 260మంది వివిధ విభాగాల్లో పనిచేస్తున్న ఇంజనీరింగ్ కార్మికులు పాల్గొన్నారు.

# సూపర్‌సిక్స్‌హామీలు అమలు చేయాలి

**-నిరుపేదలకు రెండుసెంట్ల ఇళ్లస్థలాలు ఇవ్వాలి**

**-సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్.లెనిన్‌బాబు**




**కల్లూరు, జూన్ 2, ప్రభాతవార్త:** ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చినటువంటి సూపర్‌సిక్స్ హామీలనున అమలుచేసి నిరుపేదలకు రెండుసెంట్ల స్థలం ఇవ్వాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్.లెనిన్‌బాబు డిమాండు చేశారు. సోమవారం కల్లూరు తహశీల్దారు కార్యాలయం ముందు భారతకమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్రసమితి పిలుపుమేరకు శ్రీరామచంద్రనగర్ సెంటరు నుంచి కల్లూరు తహశీల్దారు కార్యాలయం వరకు ర్యాలీగా చేరుకుని ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ నగర సహాయకార్యదర్శి దంబోళం శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా లెనిన్‌బాబు మాట్లాడుతూ కూటమిప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన వెంటనే నిరుపేదలకు పట్టణ ప్రాంతంలో రెండుసెంట్లు, గ్రామీణ ప్రాంతంలో మూడుసెంట్ల ఇళ్లస్థలాలు కేటాయించి నిర్మాణం కోసం రూ.5లక్షలు మంజూరు చేస్తామన్న హామీని ఎందుకు అమలుచేయలేదని ప్రశ్నించారు. సూపర్‌సిక్స్ హామీల్లో భాగంగా రైతులకు ఏడాదికి ఆర్థికసాయం, విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.15వేలు, 20లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగభృతి నెలకు రూ.3వేలు, ఉచితబస్సుప్రయాణం, నెలకు మహిళలకు రూ.1500, మూడు ఉచిత గ్యాస్‌సిలిండర్లు ఇస్తామన్న హామీలు అమలు నోచుకోకపోవడాన్ని సిపిఐ తీవ్రంగా తీసుకుందనా ్నరు. అమరావతి, పోలవరం నిర్మాణాలకు మాత్రమే రాష్ట్రప్రభుత్వం ప్రత్యేక చొరవతో నిధులను కేటాయించి ఇతర ప్రాంతాల అభివృద్ధి పట్ల పూర్తిగా నిర్లక్ష్యం చేయడం సిగ్గుచేటని విమర్శించారు. కార్పొరేట్ వ్యక్తులకు ఎకరా 99 రూపాయలకు లీజుకు ఇస్తూ మరోవైపు నిరుపేదలకు ఇళ్లస్థలాలు ఎందుకు ఇవ్వడం లేదని అడిగారు. నిరుపేదలు అంటే ఇంత నిర్లక్ష్యమా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగనన్న కాలనీలో మౌలికసదుపాయాలు కల్పించి టిడ్కోలబ్ధిదారులకు వెంటనే గృహాలను అందించాలన్నారు. సూపర్‌సిక్స్ హామీలను అమలుచేసేందుకు ఉద్యమాలు కొనసాగిస్తామన్నారు. నిరుపేదల ఇళ్లస్థలాల పట్ల నిర్లక్ష్యం చేయకుండ వారికి న్యాయం చేసే విధంగా అధికారులు కృషిచేయాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో నగరపార్టీ కార్యవర్గ సభ్యుడు అన్వర్‌రాజీవ్, గృహకల్ప నుంచి రామాంజనేయులు, సీనియర్ నాయకులు పెద్దటేకూరు పుల్లన్న, దొడ్డిపాడు భాష, మధుకృష్ణ, ముజఫర్‌నగర్ నుంచి రబీయా, షరీఫ్‌నగర్ నుంచి మాధవి, నూర్జహాన్, మల్లికార్జున, అల్లాబిబాబురావు, సాయిపుష్ప, అరుణమ్మ, దప్పుకళాకారులు మాణిక్యం, మల్లికార్జున, శీను, శేషు, తదితరులు పాల్గొన్నారు.

# వెన్నుపోటు దినం విజయవంతం చేద్దాం



**ఆస్పరి, జూన్ 2, ప్రభాతవార్త:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ నెల 4వ తేదీన చేపట్టే వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని వైసిపి నాయకులు పిలుపు నిచ్చారు. సోమవారం మండల కేంద్రమైన ఆస్పరిలో కన్వీనర్ బసవరాజు ఆధ్వర్యంలో స్తానిక గాంధీ పార్కులో వెన్నుపోటు దినం పోష్టర్లను విడుదల చేశారు. అనంతరం జడ్పిటిసి దొరబాబు, ఆస్పరి మాజీ సోసైటి చైర్మన్ కట్టెల గోవర్ధనరెడ్డి, ఎం.పి.పి. సుంకర ఉమాదేవి, రామాంజనేయులు మట్లాడుతు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కావస్తున్న నేటికి సంక్షేమ పథకాలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఎన్నిక మేనిఫేస్టోలో సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని సి.ఎం.చద్రబాబునాయుడు తప్పుడు హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి రావడం జరిగిందన్నారు. రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం తప్ప ఇతర ఏ పథకాలు అమలు కావడంలేదన్నారు. కావున వైసిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయలని వారు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పెద్దయ్య, తాలుకా యూత్ అధ్యక్షులు అశోక్, తిమ్మప్ప, సీనియర్ నాయకులు శివానంద, మసాల ప్రకాష్, బినిగేరి, బసవనూరు సర్పంచులు వెంకటేష్, చిగిలి ఎంపిటిసి రాధాకృష్ణ, బీటెక్ వీరభద్రి, హలిగేరి నాయుడు, యాటకల్లు శివ, ఎర్రిస్వామి, మునిస్వామిచ శేఖర్, బాలరాజు, ఉల్లెప్ప, చంద్ర, వీరేంద్ర, సందీప్, చిన్నరెడ్డి, హుశేని, నాగేంద్ర, రంగస్వామి, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతుల కోసమే రెవెన్యూ సదస్సులు

**క్రిష్ణగిరి, జనవరి2, ప్రభాతవార్త:** రైతుల సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని తహసీల్దా ర్ చంద్రశేఖర్‌అన్నారు. గురువారం మండల పరిదిలోని టి.గోకులపాడు గ్రామంలో రెవెన్యూ సదస్సు లు నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఏమైనా పొలం తగ దాలున్న, పట్టాదారులు మరణించిన వారి వారసులు పేరిట పాసుపుస్తకాలు కోసం అప్లయ్ చేసుకోవచ్చునన్నారు. పొలం గట్టు దగ్గర సమస్యలు ఉన్న వారు అర్జీలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదికారులు, గామ రైతులు పాల్గోన్నారు.

# హౌసింగ్ బోర్డులో చౌక దుకాణం ఏర్పాటు చేయాలి

**-రూ.10ల ఉచిత బియ్యానికి రూ.60 ఆటో చార్జీలు**

**నందికొట్కూరు, జూన్ 2, ప్రభాతవార్త:** పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీ మరియు విద్యానగర్ కాలనీలో దాదాపు 600లకు పైగా కుటుంబాలు ఉన్నాయని కార్డుదారులు చాల దూరం వెళ్ళి రేషన్ తీసుకోవడం ఇబ్బందికరంగా ఉందని కావున హౌసింగ్‌బోర్డు కాలనీలో ప్రభుత్వ చౌకదుకాణం(డీలర్) ఏర్పాటు చేయాలని కాలనీవాసులు కోరారు. హౌసింగ్‌బోర్డు, విద్యానగర్, లింగంవీధి, కాలేజీరోడ్, సుబ్బారావుపేటలో కొంత భాగం రెండు డీలర్ల షాపుల కిందికి వస్తాయని అయితే ఈ రెండు షాపులు ఒకే చోట పక్కన పక్కన ఉన్నాయని ఒక దానిని హౌసింగ్ బోర్డు కాలనీలో ఏర్పాటు చేయాలని వారు కోరారు. ప్రభుత్వం ఇచ్చే 10 కి.లో. రేషన్‌కు రూ.60లు ఆటో చార్జీలు అవుతున్నాయని కాలనీ వాసులు వాపోతున్నారు. దాదాపు 1.కి.మీ వెళ్ళడం ఇబ్బంది కరంగా ఉందని గత కొంత కాలం నుండి విద్యానగర్, హౌసింగ్ బోర్డు కాలనీవాసులు పాలకులకు, అధికారుల దృష్టికి తీసుకొని పోయిన పట్టించుకోవడం లేదన్నారు, ఎండియు వాహనాలు రద్దు కావడంతో రెండు కాలనీల ప్రజలు చౌకదుకాణం వద్దకు వెళ్ళాలంటే ఇబ్బందులు పడుతున్నామని ఇప్పటికైన అధికారులు స్పంధించి మా సమస్యను పరిష్కారించాలని వారు కోరారు.

# వెన్నుపోటు దినాన్ని జయప్రదం చేయండి



**తుగ్గలి, జూన్ 2, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని దీనిని ప్రజలకు వివరించేందుకు వైకాపా అధ్యక్షుడు మాజీ సి.యం.వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు ఈ నెల 4న చేపట్టే వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వైకాపా నాయకులు పిలుపు నిచ్చారు. సోమవారం మండల కేం ద్రమైన తుగ్గలిలోని మాజీ ఎమ్మెల్యే తమ్మారెడ్డి గృహం నుండి వై.ఎస్సార్ విగ్రహం వరకు ర్యాలీ చేసి వైఎస్సార్ విగ్రాహానికి పూలాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించి వెన్నుపోటు దినం పోష్టర్లను విడుదల చేశారు. ఈ సంధర్భంగా నాయకులు మాట్లోడుతు ప్రజలను నయవంచనకు గురి చేసిన కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు వైసిపి కార్యకర్తలు సిద్ధం కావాలని, చంద్రబబుకు కనువిప్పు కలిగేలా కార్యక్రమన్ని విజవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మండల కో-ఆప్షన్ సభ్యులు చాంద్‌బాషా, నునుసాఆరాళ్ళ గోపాల్‌రెడ్డి, డాక్టర్. రంగారెడ్డి, శ్రీనివాసరెడ్డి, సత్తప్ప, దేవరాజు, బొల్లవానిపల్లి శేఖర్‌రెడ్డి, గిరిగేట్ల రఘురాంరెడ్డి, మీటే సర్పంచ్ సలహాదారుడు రామునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహాలలో మౌలిక వసతులు కల్పించాలి




**ఆస్పరి, జూన్ 2, ప్రభాతవార్త:** ప్రభుత్వ సంఘిక సంక్షేమ వసతి గృహాలలో మౌళిక వసతులు కల్పించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి శరత్‌కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం రెవెన్యూ కార్యాలయంలో తహాసిల్దార్ రామేశ్వర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతు విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న నేపథ్యంలో సమస్యల వలయంలో వసతిగృహాలు ఉన్నాయని, విద్యార్థులు త్రాగేందుకు మంచినీటి సమస్య ఉన్న ఎవరు పట్టించుకోవడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వసతిగృహాలకు రెగ్యుర్ వార్డెన్లను నియమించాలని, ఇంచార్జ్ అధికారులు ఉండడంతో పాలన అస్తవ్యస్తంగా ఉందని, మెస్, కాస్మోటిక్ చార్జీల బిల్లులు పెండింగ్‌లో ఉండడంతో నాణ్యమైన ఆహారం అందడంలేద్నారు. ఇప్పటికైన సంభంధిత అధికారులు స్పంధించి వెంటనే సమస్యలను పరిష్కారించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు సుమంత్, దస్తగిరి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదానికి వ్యతిరేకంగా దేశ ప్రజా సమైక్యత ర్యాలీ



**దేవనకొండ, జూన్02, ప్రభాతవార్త;** దేశంలో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా దేశ ప్రజా సమైక్యత ర్యాలీని సోమవారం సీపీఐ, సీపీఎం, వైసీపీ పార్టీల ఆధ్వర్యంలో దేవనకొండలో నిర్వహించారు. స్థానిక పాత తహసీల్దార్ కార్యాలయం నుంచి బస్టాండు వరకు ర్యాలీగా వెళ్లి బస్టాండులో సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి నరసారావు, సీపీఐ, సీపీఎం, వైసీపీ నాయకులు మద్దిలేటిశెట్టి, వీరశేఖర్, కిట్టులు మాట్లాడూత ఉగ్రవాదం, మతోన్మాదం యుద్ధోన్మోధంలకు వ్యతిరేకంగా దేశ ప్రజలంతా ఐక్యంగా ఉన్నారన్నారు. ముష్కరుల నుంచి దేశాన్ని కాపాడుకోవడానికి ఐక్యంగా ఉన్నారని, అయితే ఉగ్రవాదాన్ని ఒక మతానికి ఒక కులానికి అంటగట్టడం శోచనీయమన్నారు. దేశంలో ఇలాంటి పరిస్థితులు నెలకొన్నాయని, మతోన్మాదం, ఉగ్రవాదం, కులంని, మతాన్ని చూడదని, హింసయే వారి మార్గమని, సమస్థ ప్రజానీకం వీరికి వ్యతిరేకంగా ఐక్యంగా నిలబడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు యూసుఫ్‌బాషా, అశోక్, బజారి, రంగస్వామి, రంగన్న, మహేష్, నాగరాజు, కుమార్, రంగడు, చంద్రన్న, కొండన్న, పెద్ద రంగన్న, నరసింహుడు తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ భూముల కౌలుకు వేలంపాటల్లో పెరిగిన ఆదాయం



**రుద్రవరం, జూన్2, ప్రభాతవార్త:** మండలకేంద్రమైన రు ద్రవరంలోని భాస్కరనందీశ్వర ఆలయంలో సోమవారం నిర్వహించిన దేవాలయ భూముల కౌలు వేలంపాటలో ఆదాయం పెరిగినట్లు ఇఓ సాయిజయచంద్రారెడ్డి తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాదాయ ఇన్‌స్పెక్టర్ కార్తీక్ ఆదేశాలమేరకు మండలకేంద్రమైన రుద్ర వరంలోని ఆంజనేయస్వామి, దొర్విలక్ష్మీనర సింహస్వామి, భాస్కరనందీశ్వరస్వామి ఆలయాలకు చెందిన 39.76ఎకరాల భూములకు వేలంపాట నిర్వహించామన్నారు. ఇందులో గత ఏడాది రూ.3.11ల క్షలకు వేలంపాట నిర్వహించగా ఈ ఏడాది రూ.5.23లక్షలకు వేలంపాట పాడారన్నారు. దీంతో గత ఏడాది కంటె రూ.2.12లక్షల ఆదాయం అధికంగా వచ్చిందన్నారు. ఈ వేలంపాటల్లో గ్రామనాయకులు ఎల్‌వి.రంగనాయకులుశెట్టి, పోలాగురుమూర్తి, ఏరువకృష్ణమూర్తి, రైతులు, దేవాదాయసిబ్బంది, పాల్గొన్నారు. కౌలు భూములకు వేలం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండ ఎస్ఐ వరప్రసాద్, పోలీసు బందోబస్తును ఏర్పాటుచేశారు.

# ఉగ్రవాదం నశించాలి..దేశాన్ని కాపాడాలి



**మంత్రాలయం, జూన్ 2, ప్రభాతవార్త:** దేశంలో ఉగ్రవాదం నశించాలి..దేశ సమగ్రతను కాపాడాలని వామపక్ష పార్టీల నాయకులు భాస్కర్ యాదవ్, తిక్కన్న, జయరాజులు అన్నారు. సోమవారం మంత్రాలయంలో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పహల్గాం ఉగ్రవాద ఘటనను ప్రతిఒక్కరు ఖండించాలి ్సన అవసరం ఉందన్నారు. దేశ సమైక్యతను కాపాడాలి ్సన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. ఉగ్రవాదులపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశిరు. ఈ కార్యమ్రంలో లక్ష్మణ్ణ నాయక్, గాబ్రియేలు, రాజు, శ్రీనివాసులు, అనిల్, ప్రాణేష్ తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ హామీలు అమలు చేయాలి



**తుగ్గలి, జూన్ 2, ప్రభాతవార్త:** ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చి సూపర్ సిక్స్ పథకాలను అమలు పరచాలని సిపిఐ పార్టీ కార్యవర్గ సభ్యుడు నబీరసూల్, మండల పార్టీ అధ్యక్షుడు సుల్తాన్ డిమాండ్ చేశారు. సోమవారం మండల రెవెన్యూ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు హామీలను అమలు పకచలేదని కేవలం కాలలయాపన చేస్తు ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. పట్టణ ప్రాంతంలో మూడు సెంట్లు, గ్రామీణ ప్రాంతంలో రెండు సెంట్లు స్థలాలు ఇచ్చి ఇళ్ళు మంజూరు చేస్తామని ఇంత వరకు ఇవ్వలేదని, ప్రభుత్వం హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఇప్పటికైన స్పంధించి హామీలు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వెంకటేష్, నాగరాజు, మాబుపీరా, వెండెకల్ నాగరాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేరుశనగ విత్తనం కోసం రిజిస్ట్రేషన్ చేసుకుంటున్న రైతులు




**తుగ్గలి, జూన్ 2, భ్రాతవార్త:** మండలంలోని రైతు కేం ద్రాల వద్ద వేరుశెనగ విత్తనాల కోసం రైతులు రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నారు. సోమవారం సోమవారం ప్రారంభమైన ఈ ప్రక్రియన్ మండల వ్యసాయశాఖ అధికారి పవన్‌కుమార్ పర్యవేక్షించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు కె 6రకం విత్తనం క్వింటాల్ పూర్తి ధర రూ.9300లు కాగా 40శాతం సబ్సిడితో రూ.5580కి రైతుకు ఇవ్వడం జరుగు తుందన్నారు. కావున రిజి స్ట్రేషన్ సమయంలో రైతు వారి అధార్‌కార్డు, పొలం పాస్‌బుక్ జిరాక్స్, ఫోన్ నెంబర్‌తో వచ్చి రైతు సేవా కేంద్రంలో పేరు నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ అగ్రికల్చర్ అసిస్టెంట్ లోహిత్, ఎంపిఈఓ స్రవంతి పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ చింతా నాగయ్య మృతి



**నందికొట్కూరు, జూన్ 2, ప్రభాతవార్త:** మేజర్ గ్రామపంచాయితీ నందికొట్కూరు మాజీ సర్పంచ్ చింతా నాగయ్య సోమవారం ఉదయం మృతి చెందారు. గౌరు వెంకటరెడ్డి ముఖ్య అనుచరుడుగా ఉన్నారు. మేజర్ పంచాయితీ సర్పంచ్‌గా పట్టణాభివృద్ధికి విశేషంగా కృషి చేశారు. అనంతరం మున్సిపాల్టిగా ఏర్పడింది. ఈ విషయం తెలిసిన వెంటనే పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు ఆయన ఇంటికి వెళ్ళి మృత దేహాన్ని సంధర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. పట్టనానికి ఆయన చేసి సేవలను కొనియాడారు.

# ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు ఇవ్వాలి




**ఆస్పరి, జూన్ 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని నిరుపేదలకు ప్రభుత్వం ఇంటి స్థలం ఇచ్చి నిర్మాణానికి రూ.5లక్షలు మంజూరు ఏయాలని సిపిఐ మండల కార్యదర్శి డిమాండ్ చేశారు. సోమవారం స్తానిక పార్టీ కార్యాలయం నుండి రెవెన్యూ కార్యాలయం వరకు ర్యాలీ తహాసిల్దార్ రామేశ్వర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతు గత వైసిపి ప్రభుత్వం ఇచ్చిన స్థలం కంటే ఎక్కువ ఇస్తామని సూపర్ సిక్స్ హామీలలో భాగంగా ఇవ్వడం జరిగిందని, కావున ప్రభుత్వం వెంటనే హామీ మేరకు స్థలం ఇచ్చి రూ.5 లక్షలు మంజూరు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి కృష్ణమూర్తి, సీనియర్ నాయకులు బ్రహ్మయ్య, ఉరుకుందప్ప, బడేసాబ్, రంగన్న, హానుమంతు, ఎల్లప్ప, ఆంజనేయ, రంగప్ప, పులికొండ, ఏఐటియుసి నాయకులు హనుమంతు, చంద్రశేఖర్, లక్ష్మన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వెలుగోడు పంచాయితీ కార్యదర్శిగా నరేంద్ర



**వెలుగోడు, జూన్ 2, ప్రభాతవార్తః** వెలుగోడు మేజర్ గ్రామ పంచాయితీ కార్యదర్శిగా నరేంద్ర సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన నంద్యాల మండలం పోలూరు కార్యదర్శిగా పనిచేస్తు ఉన్నత అధికారులు ఇక్కడికి బదిలీ చేశారు. ఈసందర భ్ంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామాభివృద్దే తనవంతుగా కృషిచేస్తానన్నారు.

